
సాక్షి 24|7
ఆదిలాబాద్
సోమవారం 29-8-2016

# ఆకట్టుకున్న తోలుబొమ్మలాట



వారసంతలో ప్రదర్శిస్తున్న తోలుబొమ్మలాట

కెరమెరి : మండలంలోని హట్టి, మేడి, కేజీబీవీ ఆశ్రమ పాఠశాలలతోపాటు మండల కేంద్రంలోని వారసంతలో ఐటీడీఏ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన తోలుబొమ్మలాట ఆకట్టుకుంది. మూఢనమ్మకాలతో ప్రాణాలు పోగొట్టుకుంటున్న గిరిజనుల గురించి క్లుప్తంగా వివరించారు. అనారోగ్య సమస్యలుంటే ఆస్పత్రికి వెళ్లాలని సూచించారు. గ్రామ పెద్ద, ఇద్దరు గ్రామీణ గిరిజన మహిళలు, మంత్రగాడు, వైద్యుడు, 108 అంబులెన్స్ తోలుబొమ్మలతో గోండి భాషలో ప్రదర్శన నిర్వహించారు. ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు వినోదాత్మక నాటికను ప్రదర్శించినట్లు జైనూర్ ఏటీడబ్ల్యూవో ఆత్రం భాస్కర్ తెలిపారు. మొట్టమొదటి సారిగా ఐటీడీఏ పీవో చేసిన తోలుబొమ్మల ప్రయోగం చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ ఆటకు పద్మిని రాజారాం, హెచ్‌కే పునేశ్, సోయం భీంరావు, బోయిని ప్రకాశ్, కొడప జగ్గు గోండి మాటలు అందించారు.